The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదారాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn) SATURDAY 1-7-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో దాని వెలకు పరిమితి లేదు.

102682

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ ఆషాఢ శు॥ ౮ శనివారము ౨౬-౯-౧౩౪౨ ఫ॥ { సంచిక ౧౭

అండమాను ఖైదీలు నిరాహార దీక్ష వదలుట

జూను ౨౭ వ తేదినాడు సిమ్లాలో ఒక కమ్యూనికు యిట్లు తెల్పుచున్నది.— ఖైదీలందరును ౨౬ వ తేదినాడు నిరాహారదీక్ష వదలిరని అండమాను, నికోబారు దీవులచీఫుకమిషనరునుండి ఇండియా ప్రభుత్వమువారికి తంతివార్త వచ్చినది.

శాసనోల్లంఘన మెట్లున్నది

శాసనోల్లంఘన హేతువుచే ఖైదుచేయబడి చెఱలోనున్నవారు ఏప్రిలు నెల చివరకు ౧౦౯౫౦ మంది యుండిరి, మే నెల ఆఖరున ౭౧౨౫ మందిమాత్రమే యుండిరి; క్రిందటి సంవత్సరము మే నెల ఆఖరున ౩౧౧౬౭ మందియు, ఏప్రిలు ఆఖరున ౩౨౫౫౮ మందియు ఉండిరి. ఈ సంవత్సరము మే నెల ఆఖరున చెఱలోనున్న ఖైదీలసంఖ్యలకును, ఏప్రిలు నెల ఆఖరున వారి సంఖ్యలకును భేదము ఆయారాష్ట్రములలో క్రిందివిధమున నుండెను; బొంబాయిలో ౪౮౭, బీహారు ఒరిస్సాలలో ౫౫౯, సంయుక్త రాష్ట్రములలో ౨౭౯, బెంగాలులో ౨౫౭, మదరాసులో ౨౦౦

కాంగ్రేసువారు మానధనులు

సుఖమునకై అంతరాత్మకు విరుద్ధమగు శపథముల జేయరు.

శాసనోల్లంఘనోద్యమమందుచేరి ఖైదను భవించి ఇపుడు విడుదల జెందియున్న పూనాకాంగ్రేసు నాయకులను ౭ మందిని జూను ౨౬ వ తేదినాడు జిల్లామేజిస్ట్రేటు పిలిపించెను. అందరు హాజరైరి కాని యస్. బి. భోపత్కార్ అనువారు మాత్రము ఏదోపనివల్ల రాలేకపోయెను. హాజరైన ఏమంది మేజిస్ట్రేటు ఒకపత్రముపై సంతకము చేయుడనెను. మేము ఇంకమీద శాసనోల్లంఘనోద్యమములో పాల్గొనము; నిషేధము, శిస్తులనెగవేయుట మొదలగు శాసనోల్లంఘన కార్యములకు బలమునిచ్చు సభలలో మేము పాల్గొనము, మాట్లాడము; పూనాసరిహద్దులను వదలిపెట్టవలసి వచ్చినపుడు మేము ముందుగా జిల్లామేజిస్ట్రేటుకు తెలియజేసెదము—అని యీ విధముగా వ్రాతలో శపథము చేయవలసినదని ఆనాయకులు కోరబడిరి. అందుకు అందరును నిరాకరించిరి. మేజిస్ట్రేటు వారిని యిండ్లకు పోనిచ్చెను.

కాంగ్రేసు నిర్బంధములు

సన్నబాదు అభయాశ్రమము, కాంగ్రేసు కమిటీల యాజమాన్యము క్రిందనుండు జాతీయపాఠశాలలో ఉపాధ్యాయులైన అమూల్యచంద్ర వర్తి బెంగాలు క్రిమినలులా అమెండుమెంటు చట్టము ననుసరించి అరెస్టు చేయబడియుండెను. కాంగ్రేసుకు వాలంటీర్లను చేర్చుకొనిరనియు కాంగ్రేసుబులెటినులను నవాబ్ గంజులో పంచిపెట్టిరనియు నేరము వారిపై మోపబడెను. మేజిస్ట్రేటు నేరమును స్థిరపరచి ౭౫ రూపాయల జరిమానా విధించెను. దీనిని చెల్లింపనిచో ౫ నెలలు కఠినకారాగారవాస మనుభవింపవలెను.

జైలులో రాజకీయచర్చ

అలహాబాదు 'లీడరు' పత్రికయొక్క డెహ్రాడూను విలేఖరి మాలవ్యాపండితుడు పండితజవహరలాలు నెహ్రూగారితో జిల్లాజైలులో జూను ౨౩ నాడు చాలాసేపు సంభాషించియుండినట్లు తెలుపుచున్నాడు. ఏమిభాషించినది తెలియకున్నను, ప్రస్తుతము ప్రభుత్వమునకును కాంగ్రేసుకునుగల సంబంధ వైరస్యమును గూర్చి చర్చజరిగినట్లు సమీపస్థులు ఎక్కువ తెలిసినవారు నమ్ముచున్నారట.

చాలామందికాంగ్రేసు ఖైదీల విడుదల

పండిత మదనమోహన మాలవ్యాగారి అల్లుడగు పండిత చంద్రకాంత మాలవ్యాగారు గోండాజైలునుండి విధించిన శిక్షాకాలము ముగియకముందే జూను ౨౭ వ తేది వదలబడిరి. జూను ౨౭ వ తేది ౩౦ మంది రాజకీయ నిర్బంధితులు అలహాబాదు జైలునుండి వదలబడిరి. ఇంకాయెక్కువమంది వదలబడనున్నారు. పండిత జవహర్లాలుగారు ఆగస్టు ౧౫ నాడు విధించిన శిక్షాకాలము పూర్తికాగానే విడువబడుదురు. జవహర్లాలు దవతె మంచిదను కారణముతో శిక్షలోకొంత భాగము మాఫీచేయబడినది. జరిమానా వారిమోటారుకారు అమ్మకము వలన వసూలుచేయబడెను.

జూను ౨౮ వ తేది ఉదయమున ఎఱవాడ జైలునుండి కర్ణాటక కాంగ్రేసు నాయకుడగు గంగాధరరావు దేశపాండ్యగారు విడువబడిరి. ఆసీగారు వారిని జైలుగేటువద్దకలిసికొని పర్ణకుటికి గొంపోయిరి. అచట యిమువురును గాంధిమహాత్ముని దర్శించిరి.

కాంగ్రేసునాయకుల సభ

ఈవారములో గాంధిమహాత్ముని క్రమాభివృద్ధిని చూడగా జులై మధ్యనాటికి వారు కాంగ్రేసు కర్తవ్యమును గూర్చి ఆలోచింపగల్గుదురని ఆశగల్గుచున్నది. జూను ౨౭ వ తేదినాడు వారి తూకము ౯౭ పౌండ్లు అనగా ముందురోజుకంటె ఒకపౌండు ఎక్కువ యుండెను. ఇందువల్ల జూలై ౧౫ వ తేదినాటికి ప్రస్తుత రాజకీయస్థితిని కాంగ్రేసుయొక్క భవిష్యత్కర్తవ్యమును గూర్చి విచారము చేయుటకై ఇప్పుడు జైళ్ళ వెలుపల నున్న కాంగ్రేసునాయకులు పర్ణకుటివద్ద సమావేశమగుటకు సన్నాహము చేయబడుచున్నది; గాంధిగారు ఆనాటికైనను దూరప్రయాణమునకు సమర్థులు కాగలరను నమ్మకములేక పోవుటచే సమావేశము పర్ణకుటివద్ద జరుగవలసినట్లు ఏర్పడుచున్నది. అణేగారు తేదివిషయమున కచ్చితమైన ఏ నిర్ణయముగాని చేయబడలేదని చెప్పినను జులై ౧౫ వ తేదిని అందరు గ్రహింపగలరని ఊహింపవచ్చును. జూను ౨౭ వ తేది నాడేర్పరుగవలసిన తేదినిర్ణయము అణేగారు గాంధిగారిని దర్శింపలేకపోవుటచే జరుగలేదు. అణేగారును రాజగోపాలాచారిగారును పూనాలోనే యుండెదరు. శ్రీమతి సరోజినిదేవి ఈ ౨౫ వ తేదిసాయంకాలము పూనావదలి ౨౬ వ తేది ఉదయము హైదరాబాదు (దక్కను) చేరెను. ఆమె జబ్బుగానున్నందువలన ఉపశాంతికై యింటికివచ్చినది. అయినను ఆమె జూలై ౧౫ నాటికి మరలపూనా చేరగలదు. తక్కిన కాంగ్రెసు నాయకులుకూడ ఆహ్వానింప బడుచున్నారు. మాలవ్యాపండితుని ఆరోగ్యము అనుకూలమగుచో వారును పర్ణకుటి రాజకీయచర్చలో పాల్గొనవచ్చును.

—

గాంధిగారి పద్ధతి ఓడినది

సుభాసుగారి పద్ధతియేమి?

వియన్నాలో ఇంగ్లీషుమూలాడువారి సంఘములోనుపన్యసించుచు సుభాసుబోసుగారు గాంధిగారి పద్ధతి ముఖ్యముగా శాసనోల్లంఘనము, భారతదేశ స్వాతంత్ర్యమును సంపాదించుటలో ఓడినదనిరి; వారు 'భారతదేశముయొక్క స్వాతంత్ర్యసమరము' అను విషయమునుగూర్చి ఉపన్యసించిరి. బ్రిటిషువారి పరిపాలన మారంభమైన నాటినుండి జరిగిన ప్రదర్శనముల యొక్క వైజ్ఞానిక, సాంఘిక, రాజకీయ చర్యలను వారువివరించి, భారతీయులు స్వాతంత్ర్యమును కోల్పోయిరనువారి వాదములను ఖండించిరి. ఇంగ్లాండు ప్రపంచమందన్నిచోట్లను ఇండియాకు ప్రతికూలముగా చేయు ప్రచారము ఖండించుటకు వ్యతిరేక ప్రచారమును భారతీయులు చేయుటలేదని బోసుగారు వగచిరి. ఇప్పుడు భారతీయులు స్వాతంత్ర్యము వచ్చునంతవరకు పోరాడుటకు కృతనిశ్చయులై యుండుటచే యిప్పుడు వారితో సంధిచేసికొననిచో బ్రిటిషువారు తర్వాత చింతింపవలసి వచ్చుననియు, ఇండియాయున్న తక్కిన దేశములున్న స్వతంత్రములగునంతవరకు ప్రపంచములో శాంతి యుండదనియు చెప్పి బోసుగారు ముగించిరి.

—

వినారా?

మరిచిపోయిన ముచ్చట్లు:—

చాలాదినాలైంది మా పాఠకులతో ములాఖాత్ కాక! ఈతడవ అన్ని కల్లసారా కథలే చెప్తాను. కైపెక్కుతుం దనే భయంగియం యేమిన్నిలేదని మనవి చేస్తున్నా. మొన్న నే అంటే ౧౫ దినాలనాడు కోల్లాపురం (పట్నపోలు) సంస్థానములో ఒక గ్రామములో ఒక వెలమవారింట్లో పెండ్లి జరిగింది. పిల్లగానివాండ్లు అచ్చంపేట తాలూకావారు. పిల్ల వానివెంట ౧౫౦ మంది పెండ్లిపెద్దలు ౧౦ తాయిఫాలు ౭౦-౭౦ యెడ్లపోండ్లు ౭౦ మంది సుమారు ఆసామీలు యింకా ౧౦—౨౦ చిల్లరవాండ్లు బయలు దేరినారు. తాయిఫాలంటే భోగము వారు సుమండీ. యీపది తాయిఫాలలోని భోగము వాండ్లను ఒక్కొక్కొ పోనివాడు లెక్కయగా మొత్తము ౭౦ మంది మసలిములక నలుసువి. పనికివచ్చేవి కావి, వె మక తాళము గొట్టేవి పక్కమద్దెల వాయించేవారు, వెకమం డిఅలాపన అందుకొని బొంగుగొంతుతో కీచునునట్టి వంటి కష్టము [illegible]— లెక్క కడవారు.

ఈ మొత్తము మందిలో ఒక రే ఒకరు కల్లుగ్రాగని పెద్ద మనిషి. తక్కినవాళ్లంతా సుక్క తప్పకుండా ప్రాటుపు చిన్న కడవలు అమాంతంగా ఖర్చు చేశారు. పీరు పిల్లవారి పూరికి చేరేదానికి ౨ గంటలకుముందే ఒక రాయబారిని పంపినారు. కల్లువక బండిపూర్తిగా రిజర్వ్ చేసి వుంచమని చెప్పిపంపినారు.

ఇక పెండ్లి కూతురింటి వారికథ. పెండ్లికూతురుతండ్రి యెవరి మాటను నొప్పించగూడదని. అతని తమ్ముడు—ఛట్ అదేమిమాట! యీలాగు కల్లుసారాయి నేను సప్లై చేయమం టాను. లేస్తే భోగమువారిని సప్లై చేయ మంటాను. యెల్లుం డియింకేమి సప్లై చేయ మంటారో. ఆనిరోపించుకొని యిట్లా జవాబు వ్రాసిండు—అస్సలు బాబుకెలు పేస్తున్నాను సుమండీ—

మా యింట్లో కల్లు సప్లై చేసే ఆచారంలేదు. కోపమన మ బాబూ [illegible]— పెండ్లి కొడుకువాండ్లకి కోపంవచ్చినది. ౧౫ రూపాయాలు కిరాయి బండ్లు పాటేసి ఒదేమనిషిని దగ్గర గ్రామానికి పంపించి అప్పుడే గ్రామంలో లభ్యమై నకవచ్చిన బండెడు జేరమును తెప్పించినారు. బండెకల్లుఖరీదు ౧౫ రూపాయలు, కిరాయి ౧౫. మొత్తం ౩౦ అన్నారు. బండినితమ్మరివాండ్లు మాగటి తేమును దున్న పాల్కలు పీక్కన్నారు. యెట్లాగైతేనేమి బండెడుకల్లుతో పెండ్లి తంట్లాలు పెండ్లయింట్లో కొడుకు నారు. ఒక మనిషి [illegible] పెగుల కుండా వ్రాసినారు. రాత్రి పెండ్లి అయిన ది. మర్నాడు సాయంకాలము పెండ్లికొడుకువారు కల్లు కోసాలని అన్నారు. పెండ్లికూతురు తండ్రిగారలకు మరల పాపము పడింది. పెద్దాయన తెప్పామని చిన్నాయన వెళ్లకొండ బోయి ప్రాయని పెద్దాయన పరేలన్నాడు. రహస్యం గాయింకొకనాడికి తెప్పించ యింటి దొడ్లో పెద్దకొయి పెట్టించి అందు పదికుండల కల్లుపోయించినాడు. యిట్లాలంటే కు తలాకకు ౦౧ పెట్టినారు. కొందరు [illegible] మ్రాగినారు. కొందరు పడిబోయి పింటున్నారు. కొందరు కుంభులలోనిది పుక్కొని దాపురమపోయినారు. ఇట్లా కొన్ని సాగుతూ వుంది. వాండ్లకు [illegible] మాంసము సేకర్లు సంజావనేదానికి సప్లైకూడ అయినాయి. చిన్నాయన కొట్టో యీవాసన పొరిండి. మహావేశంగా అచ్చటికి వచ్చినాడు. కల్లుకొయి మై కక్కితమ్ము తన్నినాడు. అది పగిలి, పక్కనపగిలింది. కల్లంతా బరదలై పారింది. ఒకను సలాయన తనమంత ఒట్టుకొని వచ్చినాడు. నాయనా వాకింత [illegible] గొం తెండుక పోతది. అదిలేకుంటే సచ్చిపోతా. వ్యర్థంగా త్రిం [illegible] ఇకనాకు వారముదినాలవరకు ఆకలిలేకుండా పాకతూఫ్రాంజెర్ అనియేడ్చినాడు. కచ్చేరిలంతా గడబిడా. పెండ్లిపెద్దలకు కోపంవచ్చినది లేయ డి రాలేయ్యండి అన్నారు. అందరు ముఖలు ఒకపారికలి లేచినారు కొట్టుకొను బిడ్డముతున్నారు పెండ్లికొడుకును తీసుకవచ్చారు. ప్రయాణమైనారు.

“ముదినా పెండ్లికిపోయిన ఒకపెద్ద—అయన ఆగేనా మీరొదునెండి— మాకీ బండ్లెక్కమని పోయి—ఏమంటే మీరైన [illegible]

వాడిలో ఎంతోఒకరి బతికి బతుకు [illegible] ఆలోచించు కుంటూ [illegible] అనిభూమా [illegible] బోధించినాడు. మీ వగట్టాపెండ్లి అయిందిలేండి. అకథ చెప్పవలెనంటే యింకొచాలావుంది.

* * * * *

పూర్వము పెద్దరామేశ్వరరావు (౧౮౬౫ లో చని పోయినవారు) వనపర్తి రాజ్యము చేస్తుండే జమానాలో ఒక నాడాయన షికారుపోయి దారితప్పినాడు. కొంతదూరము పోగా ఒకమనిషి యెదురైనాడు. ఒరే, వనపర్తికిబాట యెట్లరా? అడిగినాడు. “బాబా! యెవర్నడుగుతావు బాట వన్నె బాటబ్బాను ఒదుకుపో” అనుకుంటూ పోయి మాయమయి వెళ్లినాడు ఆమనిషి.

రాజాగారు నిబ్బరంగా చూచినాడువాన్ని, సరే అను కున్నాడు మర్నాడు తనరాజధానినుండివాన్ని పట్టి తెప్పించి నాడు. “ఏమిరా నిన్న హాయుస్త్రము ఏమంటివి అన్నాడు” వాడిట్లన్నాడు—“దేవరా ఒక చిన్నతోలుతిత్తి తెప్పించండి” రాజాగారు గనిపలు అట్లే తెప్పించినారు. “ఒక కుండెకల్లు తెప్పించండి” అన్నాడువాడు అట్లే తెప్పించినారు. వాడాకల్లును తిత్తిలోపోసి మూతిబాగుగా బిగించి రాజాగారి ముందు యెండలో పడవేసినాడు. ౧౫ నిమిషములలో అతిత్తిలోపల్లు పులుపెక్కి దానిలో వాయువులు కృత్రిమముత్తి కలగల దొర్లబట్టింది. అది చూపించి వాడిట్లన్నాడు—“చూస్తిరా దేవరా ప్రాణములేని తిత్తిలో కల్లుపడితే దాన్ని ఎట్లా ఆడి సుండో. ప్రాణంవుండే యీతోలుతిత్తిలో పడితే యింకేమి చెప్పాలె దేవరా!” రాజాగారు నవ్వినారు. వాన్ని మాఫీచేసి పంపినారు.

* * * * *

పదేండ్లకిందటిమాట. భోనగిరి తాలూకాలో ఒకాయన ఒకసారి పూటకిదినమనకుండా రెండుసీసాలు సారాయి త్రాగవాడు. బీదవాడు. దినానికి యిరవై సారాయన్నా త్రాగేవాడు. తెల్లవారి ౫ గంటలనుండి ప్రారంభించి రాత్రి ౧౧ గంటలకు ఖతంచేసేవాడి త్రాగుడుమును. అందుచేత యింట్లోనే దొంగదెబ్బ కొట్టి కాలం గడుపుచూస్తుంటే యీ అబ్కారీవాండ్లు వాన్ని పట్టుకొని పంచనామాచేసి చాలాను చేయించినారు. మున్సిఫుగారికిని వానికి యిట్లా సంభాషణ జరిగింది.

ముని — ఎందుకీపని చేసినావు.

వాడు—ఏమిచేయమంటావు. నాకుగుక్కకు రెండుసీసాలు కావాలె. పుట్టులేదు.

ముని—లేకుంటే ప్రాణాలేనా లా.

వాడు—ప్రాణముండే వచ్చిపోతా.

ముని—నిన్ను జేలుకు పంపిస్తా.

వాడు—జైలానికి [illegible] రెండు రెండు సీసాలప్రకారము సారాయి సప్లై చేయమని యిస్తుదేపోతా. నాకు అన్నము పెట్టకున్నా లేదు.

ముని—అయితే నీజంగా, సుక్కతిప్పకుండా రెండుసీసాలు ఒకేసారి త్రాగుతావా.

వాడు—ఓ

మున్సిఫుగారాశ్చర్యపడి. అప్పుడేమంచి ఘాటుసారా యిరెండు సీసాలు తెప్పించి యిచ్చినాడు. వాడు మాటన్న గానే రెండుక్షణములలో ఖాళీచేసినాడు “దయచేసి యింకొకటి యిప్పిస్తాం. మళ్లీయెప్పుడు దొరుకుతుందో యేమో!” అన్నాడు.

మున్సిఫుగారు వాన్నిచూచి ఆశ్చర్యపడ్డారు. “మొ క్కడమా ఖాదర్ ముల్లిమ్మిక్” వాహ్! అన్నాడు.

* * * * *

—

దురభిమాన కక్షలు విడువుడు

హైదరాబాదు హరిజనసేవకులకు విన్నపము

భారతదేశ మందంతటను హరిజనోద్యమము, గాంధి మహాత్ముని, సెప్టెంబరు నెల మాసములయందలి ఉపవాస దీక్షలవలన, మిగుల తీవ్రరూపముగా సాగింప బడుచున్నది. ప్రతివారము వెలువడుచుండెడి „హరిజన సేవకసంఘము” (Servants of untouchables socity) పక్షమున ప్రచురింపబడు „హరిజన” పత్రిక గాంచినచో చదువరులకు ఆశ్చర్యము కలుగక మానదు. ఎన్నియో దేవాలయములు హరిజనులకు తెరవబడుచున్నవి. ఎన్నియో పాఠశాలలయందు హరిజనులకు అవకాశములు కలిగింప బడుచున్నవి. హరిజనుల ఆర్థిక సాంఘికాభివృద్ధికై వేలకొలది లక్షలకొలది రూపాయలు వెచ్చింపబడుచున్నవి. ప్రస్తుతము కొందరు నాయకుల దృష్టియంతయు రాజకీయరంగమునుండి హరిజనోద్యమముపై మరల్పబడినది. ఈసమస్య ఎంతముఖ్యమైనదో, మహాత్ముని సంపూర్ణముగా గ్రహింపగలిగినారు. కొలదిదినములక్రింద హరిజన పత్రికయందు శ్రీయుత రాజగోపాలాచారి గారిచే ప్రకటింపబడిన పవిత్రవ్యాసమును చదివినచో, ఈసమస్యయొక్క ప్రాముఖ్యము తేటతెల్లము కాగలదు. ముందు మనజాతీయ జీవితమునకు ఈప్రశ్న ఎంతముఖ్యమైన దోకూడా మనము గమనింప వలసియున్నది.

బ్రిటిషు హిందూస్థానమున కీ సమస్య ముఖ్యమైనదని నుడివిన, హైదరాబాదు రాష్ట్రమందలి హిందువులకిది ముఖ్యతరమైనదని నేజెప్ప సాహసించు చున్నాను. దీనిప్రాముఖ్యముయింకను హైదరాబాదు రాష్ట్రపు హిందువులు గమనింప లేదు. హైదరాబాదు రాష్ట్రమునందు హిందూసంఘము సజీవముగా నిలువవలెనన్న అస్పృశ్యత అంతరించవలెను.

అస్పృశ్యత సజీవముగా నున్నచో హిందూసంఘము మంత్రించును. ఇదివరకే హిందూసంఘము క్షయరోగివలె క్షీణించు చున్నదనుమాట, మర్దుంషుమారి రిపోర్టుల గాంచినవారికి తేటతెల్లము కాగలదు. ఈక్రింది సంఖ్యలను గమనించిన పైవిషయము తేటతెల్లము కాగలదు.

౧౯౨౧ సంవత్సరమునందు మొత్తము జనసంఖ్యయందు

హిందువుల సంఖ్య. ౧౦౦కి. ౮౦

౧౯౩౧ సంవత్సరమునందు మొత్తము జనసంఖ్యయందు

హిందువులసంఖ్య. ౧౦౦ కి. ౭౫

(౧౯౩౧ జనసంఖ్య రిపోర్టు యిదివరకు వెలువడిలేదు గావున సంఖ్యలు సుమారుగ జూపించుచు చిల్లున్నాను.)

సుమారు నలుబది సంవత్సరములలో నూటికి పదుగురు ప్రకారము హిందువులుతగ్గుటకు అస్పృశ్యత పిశాచమేముఖ్యకారణమని వేరె చెప్పనవసరము లేదు.

హైదరాబాదు యందిదివరకు హరిజనాభివృద్ధికొరకు కృషిసలిపిన సంఘములయందు ఆదిహిందూ సోషియల్ సర్వీసులీగు ముఖ్యమైనదని చెప్పవచ్చును. ఎన్నియో సంవత్సరములు పైలీగు ప్రశంసనీయమైన సేవగావించు చుండెను. కొంతికాలమునుండి లీగుయందు అంతఃకలహములు సంభవించుటచే దానియందు కక్షలు ఏర్పడి సంఘసేవ గావింపక పోవుటయేగాక, ఇదివరకు గావింపబడిన కార్యములను చెరచుచు, నష్టములకు కారణమగుచున్నది. ఈకలహము నందలి రెండుపక్షములవారి వాదములను నిష్పక్ష పాతము దృష్టితో గమనించితిని. ఈ అభిప్రాయభేదములు మహోత్తరమైన సిద్ధాంతములపై యాధారపడిలేవు. కొందరు వ్యక్తులు స్వకీయమైన, దురభిమానమునకై పాటుబడుచు హిందూసంఘ భవిష్యజ్జీవితమును చెరుపుచున్నారు. దీనివలన హిందూసంఘ ప్రతికూలురకు దివ్యమైన అవకాశములు లభించు చున్నవి. ఇదివరకే ప్రతికూల ప్రవాహము లెన్నియో బయలుదేరినవి. ఈ ప్రవాహములు హిందూసంఘ నిర్మూలనమును జేయ నుద్దేశింప జూచుచున్నవని, పైనుదహరింపబడిన వ్యక్తులు గమనించుచును, దురభిమానపూరితులై యున్నారు. ఈకక్షలు అంతరింపవలెను. హిందూసంఘమంతయు ఏకదృష్టితో హరిజన సమస్యను ఎదిరింపవలెను. హిందువుల భవిష్యత్ రాజకీయ, ఆర్థిక, నైతిక, జీవితములను కళాపూరితముగా గావింప వలెను. ఈవిషయములను నాయకులందరును గమనించ వలయునని నావిజ్ఞాపన.

రావి: నారాయణరెడ్డి

అస్పృశ్యత అనగా అణగద్రొక్కుట

తన్నిమ్మూలనమనగా సమానాధికారమిచ్చుట

(యస్. బి. రెడ్డి)

పంచములెవరు? పంచములనగా అయిదవజాతి అనిక వాఖ్యము. అయిదవజాతి అని యేశాస్త్రము నందైన గలదా! బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులుఅని నాలుగు జాతులు కలవని మనపూర్వుల శాస్త్రములయందు తెలియుచున్నది. పంచములని అంటరానివారని చూడరానివారని తోడిసహోదరుల అవమానించుట ధర్మమేనా? ఒకవేళ వారు గోమాంస భక్షణము చేయుటచేత మనసంఘమునుండి దూరముచేయబడి యుండవచ్చునను కొందము. చెప్పులు అనగా బోయలు గోమాంసభక్షణము చేయుటలేదా? కాని వారిని మనసంఘమునుండి దూరముచేయ వీలులేదు. మనము వారవాటుల్ల దూరముగ నుంచుమని అందుమా, ముష్టియుద్ధమునకు సన్నద్ధులగుదురు. కావున వారిని యేమియు అనుటకు వీలులేదు. మనతల్లులకులోనైన ప్రతిక్షణమందుకూడా తమజీవితమును ధారపోయుచున్నట్టి సహోదరుల యందా మనయొక్క ధైర్య సాహసములు చూపించుట? మాటకట్టి కరిగేటిచేత విత్తనము జల్లి పిల్లుకట్టువారువారే. చేనుకోత బంతికట్లు తయారుచేత, బియ్యము చేయువారువారే. బియ్యము పోటుచేసి యిచ్చువరకు లేని అంటరానితనము అప్పుడు కలుగును కాబోలు. ఎవరైకాని పుట్టుకలో బ్రాహ్మణులు గాకున్నను వారియొక్క గుణములనుబట్టి బ్రాహ్మణులని యెంచబడుచుండిరి. అందుకు పురాణములలో ననేక యుదాహరణములు కలవు. శ్రీమద్రామాయణము రచించిన వాల్మీకియెవరు? నిషాదుడు కాడా? వారు బ్రహ్మర్షియై బ్రాహ్మణ గౌరవ మందలేదా? పరాశరుడు మాలవానికి పుట్టినను బ్రహ్మఋషియై బ్రాహ్మణగౌరవము పొందలేదా? వివాహములయందు నక్షత్ర వీనలంకరించు ప్రత్యక్షతా తిలకముగు అరుంధతీదేవి దర్శనము చేయించుచున్నారే? ఆమెయెవరు? మాలలనబడుహరిజనులు దేవాలయముప్రవేశించిన యెడల దేవుడు మనము మైలపడును మనియా? సరే భగవంతుడు మైలపడునను కొందము. పండరీక్షేత్రములో మరియు ఒంటిమెట గ్రామములో భక్తులగు మాలలను దేవాలయప్రవేశమున కర్హులేకరని అగ్రజాతులు వెడలగొట్టి నట్లునుపెంటనే అలయము హరిజనుల వైపుతిరిగినట్లును మనము గ్రంథములలో చదువుచున్నాముకదా! కావున భగవానుడు భక్తులసొమ్ము! అట్టిసిష్కళంకమూర్తికి జాతిభేదములుకలవా! యెవరు చిత్తశుద్ధితో ధ్యానించుదురో అట్టివారి యందేయుండునను సంగతి తెలిసిన విషయమేకదా! కనుక అంటరానితనము అవంతయులేదు. కనుక దేవాలయ ప్రవేశమును మరియుబావులు చెరువులు మొదలగువాటికి తిక్కనవారతో సాటు హక్కునొసంగుటయే అస్పృశ్యతా నిర్మూలనము గావించుట జాతిభేదములు గాంచి ఏకత్వమును పారద్రోలి హిందువులను పాడుచేసినది బ్రాహ్మణులు. పూర్వము బ్రాహ్మణోత్తములుదేవతా అని భావించు చుండిరి. కాని యిప్పుడు అటులభావించ వీలులేదు. ఓసోదర సోదరీమణులారా మనమతముయొక్క అభివృద్ధికొరకు అస్పృశ్యతా నిర్మూలనమునకు ముందంజవేయుదము. అస్పృశ్యతా నిర్మూలనము కొరకు శ్రీ మహాత్మ గాంధిగారు యెన్నియో సారులు వృద్ధంపవ్రతములు సల్పుచున్నారు. కావున తక్షణమే హరిజనుల యిండ్లకేగి పరిశుభ్రముగా నుండుకొరకు వుపదేశములు చేయుడు, త్వరపడుడు.

దేశీయ సంస్థానములు.

బాధ్యతగల ప్రభుత్వమునకై మొఱ

మైసూరు శాసన సభలోని అనధికార సభ్యులు

మైసూరు శాసనసభా సమావేశముయొక్క అయిదవ రోజునాడు మొత్తము పరిపాలనకుగాను ౫ లక్షల ౬౦ వేల రూపాయలను ప్రభుత్వమువారు కోరిరి అకోరికను చర్చించు నప్పుడు అనధికార సభ్యులు సంస్థాన ప్రజల రాజకీయాశలను సంపూర్ణముగా వివరించిరి; అంతేగాక మరికొన్ని రాజ్యాంగ సంస్కరణములను యిచ్చుటకును త్వరలో బాధ్యతాయుత ప్రభుత్వమును స్థాపించుటకును అవసరమును సమర్థించిరి. ప్రస్తుత రాజ్యాంగపు చట్టము పదిహేండ్ల క్రింద స్థాపింపబడెను. దాని ప్రయోజనము తగ్గిపోయినది, ఇప్పుడది మొదటికంటె ప్రజలచే ఎన్నుకొనబడిన శాసన సభా సభ్యులు ప్రభుత్వమునకు బాధకరముగ తోడ్పడుటకు వీలులేకుండజేయు చున్నదని ఆ సభ్యులు దలచిరి. మైసూరంతటి ప్రసిద్ధమైన భారతీయ సంస్థానములలో పరిస్థితులు బ్రిటిషిండియాలోని రాజకీయ జీవితమునకు అనుకూలముగునట్లు చేయుటకు విచారణసల్పి ఉపాయము సూచించుటకై ఒక చిన్న సంఘము నేర్పరుపవలసినదని వారు కోరిరి.

దివాను బహదూరు మాధవరావుగారు ప్రభుత్వపక్షమున జవాబు చెప్పిరి. మరికొన్ని సంస్కరణము లవసరమని సమర్థించుటయందు సభ్యులుజూపిన ఉత్సాహమును, శ్రద్ధను వారు కొనియాడిరి. అయితే తొమ్మిదియేండ్లు పనిచేయగల్గిన ప్రస్తుత రాజ్యాంగపు చట్టము ప్రజలచే ఎన్నుకొనబడు సభ్యులు ఇక ముందుకూడ పట్టుదలతో ప్రభుత్వమునకు తోడ్పడుటకు అవకాశము నిచ్చునంత సాగగలదనియు అది ప్రయోజనముండా గలదనియు దివానుగారు తెలిపిరి. ప్రజాపాలనము స్థాపింపవలయునను సూచనను ఖండించుచు దివానుగారు యిట్లు చెప్పిరి.

„మనము మనకు సర్వతోత్ర అభివృద్ధికరమైన రాజ్యాంగము నొకదానిని ఏర్పరచుకొనినాము. అదిమంచిగా ఫలించినది. చాలమేలుచేసినది. సంతోషకరముగ నున్నది. కాబట్టి ఉపసంఘము నేర్పరుప వలెనను సూచనయిప్పుడు చేయదగినదికాదు. అందుకు మరొకకారణముగూడ ముఖ్యమైనదిగలదు. అఖిలభారత రాజ్యాంగము ఎట్లుమారబోవునో సంస్థానములపై దాని దెబ్బఎట్లుండబోవునో మనకిపుడు తెలియదు. కాబట్టి ఈలోపుగా ప్రభుత్వమువారియందు అమరాగముంచి పట్టుదలతో యిప్పటి రాజ్యాంగము ప్రకారము పనిచేయుచు వారికితోడ్పడుచుండవలసినది ”

దివానుగారి నమ్మకపు మాటలను విన్నతర్వాత చర్చి జరుగలేదు, అడిగిన డబ్బువిషయమై ఓట్లు పుచ్చుకొనబడగా ఎక్కువమంది అంగీకారము దెల్పిరి.

తిరువాన్కూరుసరకుకై ప్రచారము

తిరువాన్కూరు రాజ్యపరిశ్రమల డైరక్టరు, యస్ కె. పి పిళ్లెగారు తమ రాజ్యపుసరకును, ఇతరచోట్ల వ్యాపింపజేయుటకు భారతదేశమంతా సంచార మొనర్చుచు జూను ౨౦ నాడు కరాచికివచ్చిరి. తొందరలో సిమ్లాపోయెదరు. మదరాసు మైసూరు బొంబాయి బరోడాలందు తనకార్యము చాల ఫలించెననియు, లాహోరేప్రదేశములో తిరువాన్కూరు సరకును హైభూములవారు హెచ్చుగా కొనుటకు సుముఖులైరనియు వారు తెల్పిరి. పిళ్లెగారు సిమ్లాలో చక్కెర సమావేశమునకు హాజరయ్యెదరు ఈ దేశమున ఇంకను యెక్కువ చక్కెర మిల్లుల పెట్టవచ్చునని వారి అభిప్రాయము చక్కెరయేగాక దానిఉత్పత్తితోవచ్చు చిల్లర సరకుగూడ బాగా వెల పోవునని వారుచెప్పిరి.

తిరువాన్కూరు మహారాజుగారు సార్వభౌముని దర్శించుట

గతవారమున మహారాజుగారు సార్వభౌముని దర్శించి సంభాషించిరి. మహారాజా మహారాణీ-జూనియర్ సార్వభౌముల గావించువ విందునకు వెళ్లిరనియు తెలియుచున్నది

తిరువాన్కూరులో దేవాలయసమస్య

విచారణ పూర్తియగుట

తిరువాన్కూరులో సవర్ణులతోపాటు అవర్ణులను పూజాది నిమిత్తము దేవాలయములలోనికి రానిచ్చుట సంకటమంటిఅనుకూలురను విషయమును పరిష్కరించి ప్రభుత్వమువారు హరిజనులకు దేవాలయ ప్రవేశము నిచ్చుటకు అనుకూలమైన చట్టముచేయ వచ్చునా అని నిర్ణయించి నివేదించుటకై సంస్థానముయొక్క ప్రభుత్వమువారు ఒకవిచారణ సంఘము నేర్పాటుచేసి యుండిరి సంఘసభ్యులు వివిధప్రాంతములలో సంచారముచేసి అభిప్రాయములను గ్రహించిరి. సంఘమువారు వివిధవ్యక్తులవారికి వారివారి అభిప్రాయముల దెల్పుటకై ఆహ్వానముల నంపిరి అయితే పెక్కుచోట్ల ప్రముఖులైనవారు ముందుకు రాలేదట. ఎట్లైననేమి జూను ౧౫ వ తేదితో విచారణపూర్తి యైనది నివేదిక తయారుకానున్నది. ఎక్కువమంది దేవాలయములలోనికి హరిజన ప్రవేశమునకు అనుకూలముగ అభిప్రాయమిచ్చినట్లు తెలియుచున్నది

పార్లమెంటులో ఇండియాను గూర్చి సంగతులు

(రూటరు) లండను, జూను ౨౨

'ఎవరుకోరినను కాంగ్రెసువారు విడువబడరు

విచారింపబడినట్టియు లేదా దౌర్జన్యేతర దోషములకై శిక్షింపబడినట్టియు రాజకీయ ఖైదీలను విడుదల చేయవలసినదని గొప్పభారతీయులు తంతివార్త పంపిరని బట్లరుగారు కామన్సుసభలో ప్రత్యుత్తర మొసంగిరి భారతదేశ రాజ్యాంగ నిర్మాణమునందు కాంగ్రెసు మహాసభవారు పాల్గొనవలసిన యావశ్యకమునుగూడ ఆప్రముఖులు స్పష్టపరిచిరని ఆయన చెప్పెను. ఇందువిషయమై ఫిబ్రవరి ౧౫ తారీఖున సర్ సేమ్యుయలు హోరుగారు గావించియుండిన ప్రకటనకు మార్పేమియు కలుపవలసిన యావశ్యకములేదని బట్లరుగారు చెప్పిరి.

మీరట్ ఖైదీలకు 'ఏ' తరగతి ఎందుకీయరాదు?

మీరట్ ఖైదీలకు తగినసౌకర్యము లొసగకుండిన విషయమై థామస్ విలియమ్సుగారును, జాన్ గారును ప్రశ్నచేయగా, „ఏ ' తరగతిలోగాక , బి” తరగతిలో మీరట్ ఖైదీల నుంచినందుకు సంబంధించిన విషయముల నన్నిటిని రాష్ట్రపు ప్రభుత్వమువారు విచారించినట్లు హోరుకు సంతృప్తి కలిగెనని బట్లరుగారు చెప్పిరి వీరు మొదట „బి” తరగతిలోనుండిరి. కాని తరువాత వారిని „సి”కి మార్చిరని ఆయనచెప్పెను.

౧౫ సంస్థానములలో బ్రిటీషు మంత్రులు

ఐరోపీయోద్యోగులు మంత్రులుగా నియమింపబడిన ౧౫ సంస్థానముల పేర్లను ప్రకటించుటకు బట్లరుగా రంగీకరించిరి. సంస్థానాధిపతులు ఫెడరల్ శాసనసభలకు ప్రతినిధులను నియమించు నధికారమును స్వేచ్ఛత తగ్గించలేదని ఆయన చెప్పెను.

మలేనుండి తిరిగివచ్చినవారు

ఈ ౫ సంవత్సరములలో ఫెడరేటెడు మలే స్టేట్లనుండి తిరిగివచ్చిన భారతీయుల సంఖ్య ప్రకటించుటకుగూడ బట్లరుగా రంగీకరించిరి. ఫెడరేటెడు మలేస్టేట్లకు వలసపోవువారి విషయమై యవలంబింపదగిన పద్ధతిని భారత ప్రభుత్వమువారు మార్పవలచిరో లేదో తనకు తెలియదు. కాని రబ్బరు పరిశ్రమ చాల మందముగా నుండుటవలన ప్రస్తుతము వలసపోవుట ఆగిపోయినదని ఆయన చెప్పెను

ఇండియా-బర్మాకు మధ్య ప్రయాణము

ఇండియా బర్మాలేవుల మధ్య ప్రయాణము చేయు పడవలలో పనిచేయువారి సంఖ్యను హెచ్చుబోట్లవడిని తగ్గించుటకు బర్మా ప్రభుత్వమువారి సూచనల విషయమై భారత ప్రభుత్వమువారేమి చర్య గైకొనదలచిరో విచారింతునని బట్లరుగారు చెప్పిరి

అండమాను ఖైదీలను యిండియాకు పంపుటలేదు

అండమాను దీవులనుండి రాజకీయ ఖైదీలను భారత ప్రభుత్వమువారు ఇండియాకు పంపివేయవలెనని థామస్ విలియమ్సుగారు చేసినవాదమును బట్లరుగారు నిరాకరించిరి గతమాసములో చనిపోయిన ముగ్గురిలో ఇద్దరు నిమోనియాచేత మరణించిరి కాని, నిరశనవ్రతము కలిగిన వారు చనిపోలేదని ఆయనచెప్పెను. జైలుపాల నియమములను తిరస్కరించుటకు ప్రారంభింపబడిన నిరశనవ్రతములను అధికారులు ప్రతిఘటింపక తప్పదు, అని ఆయన చెప్పెను,

అండమాను దీవులలో నుంచబడిన బ్రిటిషు సైనికులను గూర్చి వాక్సుగారు ప్రస్తావించిరి.



గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం|| శ్రావణ శు|| ౹
సంపాదకీయము

అనుకూలింపక తప్పదు

జూలై ౨౬ వ తేది సాయంకాలము గౌరవ నీయులగు సర్ కెరెస్సుకీసు దొరగారి అధ్యక్షత్వ మున టివోలిటాకీసు భవనములో సికింద్రాబాదు మితపాన సంఘమువారు జరిపియుండిన సభలోని ఉపన్యాసములు మ. ఘ. వ. నిజాం రాష్ట్ర ప్రజలకు చాలా ముఖ్యమైనవి. కల్లు సారాయి మొదలగు మత్తు కల్గించు పదార్థముల వాడుకను తక్కువచేయు ఉద్యమము ఈరాష్ట్రమందు వ్యాప్తి జెందవలెనని మొదట ఉపన్యసించిన కోస్లెండమ్మ గారును కడపట ఉపన్యసించిన కీస్ దొరగారును బోధించిరి. ఇందుకై ఎన్నెన్ని మార్గములు సాధ్యమగునో అన్ని మార్గములు ఉపన్యాసము లలో వివరింపబడెను.

మత్తు కలిగించు వస్తువులు కొన్ని సందర్భములలో అవసరమగునను వాదమును కోస్లెండమ్మ ఖండించుచు, గొప్పగొప్ప వైద్యులే బ్రాండిని మందులలో కలిపి ఉపయోగించుట అవివేకమని ఎఱుగుదురని చెప్పెను. జబ్బులలోకూడ బ్రాంది అవసరముకాదని ఈకాలమున యూరపీయుల యొక్కయు అమెరికనుల యొక్కయు అభిప్రాయమని ఆమె తెలిపెను. వేడినీళ్లని, పాలను, కొంచెము ఉప్పును యిచ్చుటచే బ్రాంది యిచ్చినప్పటికంటె శ్రేష్ఠమైన ఫలము కనపడెనని కూడ ఆమె చెప్పెను. ఇందువలన లండనులో జ్వర చికిత్సాలయములో బ్రాంది వాడుక మానివేయబడెనట. మందులలోనైనదో కొద్దిగా వాడబడును కాబట్టి ఆవిషయములో మత్తుకల్గించు పదార్థములకు దోషములేదను వాదమును ఖండించుచు కోస్లెండమ్మ కొంచెమైనను గొప్పమైనను ఆల్కహాలు, బ్రాందీలు విషములే, నెలుపైనవే అని చెప్పెను. ఈ విధముగ మత్తుపదార్థములు ఎందుకుగాని అవసరములు కాకపోగా వాటి చెఱుపును గమనించి మనము వాటిని దూరముగ నిరోధింపవలసి యున్నది.

మద్యము మెదడును చెఱచును. అది దానిని బలహీనము చేయును. [illegible] ధానం' అనియుండ అవని మెదడు వాడైనప్పుడు క్రమముగా తక్కిన శరీరము కూడ చెడిపోవుచున్న మర్మము చూపబడినట్లు కాలేదా: మద్యమున భ్యాస మైనపిమ్మట అది లేనిది మనుష్యుని జీవయాత్ర దుస్సరమగును. దానికై అందువలన విపరీతముగ ధనవ్యయము చేయవలసి వచ్చును. ధనమంతయు పోయినను అలవాటు, రెండవ ప్రకృతి, వదలదు కాబట్టి దొంగతనమునకో బందిపోటునకో దిగవలసివచ్చును. ఏ రాష్ట్రములో అశాంతిని నాశమును స్థిరముచేయుటకు మద్య మొక్కటి చాలును. కాబట్టి మద్యపాన దురభ్యాసమును నివారించుటయందు పట్టణల ప్రజలలో నున్న లక్షల్లవసతమో ప్రజలందరి ప్రతినిధియగు ప్రభుత్వమునకు గూడ అట్లు అవసరము. భారత దేశములో ప్రతివానికి సరాసరిలెక్కన నెల ౧ కి ఆదాయము రూ ౨ ||| లు మాత్రమే మైనను అందులో ముప్పాతికపాలు మద్య నిషేవణకై వెచ్చింపబడు చుండుట చూచియు మద్యపాన దురాచారధ్వంసమునకు యత్నింపకుండుట వలన మనదేశమందు దారిద్ర్యము నానాటికి హెచ్చి పోవుచున్నది.

టివోలీటాకీభవనమందలి సభలో మద్యపానమును తగ్గించుటకు అనేకమార్గములు సూచింపబడెను. చదివిన పెద్దవారికి మద్యపానము వలని చెఱుపులను నష్టములను సప్రమాణముగా సహేతుకముగా నిరూపించుట, బాలురకు మొదటినుండి మద్యముయెడ జుగుప్సను అలవరుచుట, చదువని పెద్దవారికి ఉపన్యాసములు సినీమాలు యక్షిణీవిద్య బోధలు మొదలగువాటి ద్వారా మద్యపానమును వదలుటకు ఆశపుట్టించుట—ఇవికొన్ని ఉపాయములు. ఇందులో బాలురకు మద్యమును ద్వేషించు అలవాటును కలిగించుట చాల ముఖ్యము. ఎందువల్లననగా, బాల్యము బీజము వేయదగిన దశ. అప్పుడు ఏర్పడు బుద్ధులు గుణపడునో అట్టివి యావజ్జీవము నిలువగలవు. దీనినిబట్టి ఇంకొకటి ఊహింపదగును. శైశవము తల్లితో గడుపబడును; అనేకమంది బీదల యిండ్లలో యిపుడు తల్లులే భర్తలకును బిడ్డలకును మద్యమును త్రాగించుచున్నారు. కాబట్టి మొదట ముఖ్యముగా తల్లులకువారికి మద్యముపై ద్వేషము బుట్టించియో మరియేవిధమున గానియో పానదురభ్యాసమును వదలించవలసి యున్నది. ఈవిషయమునే కీస్ దొరగారు తమ ఉపన్యాసములో నొక్కి చెప్పిరి.

ఇక ఈ ఉద్యమమందు ప్రభుత్వమువారి పాలును విమర్శింపవలసి యున్నది. కోస్లెండమ్మగారు సూచించినరీతి మత్తుపదార్థములను సంపూర్ణముగా బహిష్కరించు శాసనమును ప్రభుత్వమువారు చేయవలెను. తమ ఆబ్కారి ఆదాయము తగ్గునేమోయని వారు భయపడరాదు. రాష్ట్రములో మద్యపాన దురాచారము నశించినచో రాష్ట్రీయుల బుద్ధిశరీరములు బాగుపడును. వారి ఆదాయములో మరికొంత మిగులును. వారు ఎక్కువ సంపాదింప గల్గుటకుకూడ మొదటిమెట్టు ఏర్పడవచ్చును. అందువలన అప్పుడు మరియొకవిధము (ఆదాయపుపన్ను యిత్యాదికము) ప్రభుత్వము వారు తమకు ముఖ్యావసరమైన ఆదాయమును గ్రహింపవచ్చును. మద్యమును త్రాగించి పన్ను వసూలు చేసికొనుటచే బీదప్రజలకు శరీరము, మెదడు, ఆత్మ, ధనము అన్నియు చెడుచున్నవి. ప్రభుత్వమువారు మద్యము లభింపనంత పన్ను వేసి, మద్యమును అసలే బహిష్కరించు చట్టమును చేయుట మేలు, ఆబ్కారి ఆదాయమును మానుకొనగల్గుచో ప్రజలకు ఆరోగ్యము దక్కును. ప్రభుత్వమువారు ఆలోటును మరియొక విధమున పూర్తిచేసికొనగలుదురు. సికింద్రాబాదు మితపానసంఘ ప్రారంభములో హైదరాబాదు ప్రభుత్వమువారు చూపిన అనుమాన భావమును గూర్చి పల్కుచు సదరు సంఘోద్యమమునకు ఆ ప్రభుత్వమువారు అనకూలింపక తప్పదు అను కీస్ దొరగారి మాటను మన ప్రభుత్వమువారు అవగతము జేసికొని మన రాష్ట్రములో మద్యపానమును తగ్గించుటకు తోడ్పడెదరు గాక!

స్థానిక వార్తలు

రోహిల్లాలు అప్పీయరాదు

రోహిల్లాలు అప్పీయరాదని అధికారులు నిషేధించినట్లు తెలియుచున్నది. ఈరోహిల్లాలు విశేషముగా ఇంగువ, కస్తూరి వ్యాపారము చేయుచుండెడివారు. కాని అదివారుత్యజించి ఎక్కువ వడ్డీతో హైదరాబాదు ప్రజలకు అప్పుల నియుచున్నట్లును, వడ్డీ తీర్పలేనపుడు రోహిల్లాలకును బాకీదారులకును తీవ్రమైన సంఘర్షణ జరుగుచున్నట్లును, కొన్ని సందర్భములలో రోహిల్లాలు కఠినబాధలు పెట్టినట్లును తెలిసికొని ఈ ఉత్తరువు చేయబడినట్లున్నది. ఈఉత్తరువుకు విరుద్ధముగా వర్తించు రోహిల్లాలపై చర్య గైకొనవలసినదని పోలీసువారికి గూడ హెచ్చరింపబడినది.

దొంగతనము

మె. గల్పురములో నుండు సయ్యదు హామీదుద్దీనుకు హైదరాబాదు మొదటితరగతి మేజిస్ట్రేటగు మౌల్వీ హాషీంఅలీ ఖానుగారు ౧౫ నెలల కఠిన శిక్ష విధించిరి. నేరస్థుడు ౧౦ ఖుర్దాద్ ౧౩౪౭ రాత్రి ఒక ఆసంధ్య ఇంటిలో [illegible] ఆరెస్టు చేయబడెను. అప్పుడు ఏదోయొక ఉద్దేశముతో యతనిని విచారింపగా సయ్యద్ మహమ్మదుసాహెబుగారింట్లో రూ ౯౦౦ ల వెలగల వస్తువులను కొల్లగొట్టినట్లు బైటపడెను. కావున అతడు చాలానిరాశచెందెను

నగలని దొంగిలించుట

జూను ౨౭ తేదివాడు శరణగర మేజిస్ట్రేటుగారి కోర్టులో ముస్లిము ముకద్దమాల విచారణను చేసిరి. వాదు అప్పులిచ్చు అనేకుల పాత్రులనుపోయి నగల తాకట్టుపెట్టి అప్పులు గైకొన్నట్లును. ప్రతివాదులోను నగలను మేమే కట్టి యిచ్చెదమనుచు వారిలో కొందరు అప్పిచ్చినవారివి రూకలు పొందుచుండగా తక్కినవారు నగలకు బదులు వట్టివాట్లను ఎక్కటికట్టములలో కట్టి యిచ్చినట్లును, అప్పిచ్చువారు మొదట నమ్మికముతో ఊరకుండి కొదకు అప్పుకొనువ్రగడువు తీరిపోయిన పిమ్మట కూడ అప్పుతీసికొన్నవారు రాకుండుటచేతనే వట్టములు విప్పిచూడగా మోసగింపబడినట్లును, అంతట వారు పోలీసువారికి తెలిపినట్లును ప్రాసెక్యూషను తరపున చెప్పబడెను. ఒకనికొకడు అతడు జమానతు యిచ్చి తప్పించుకొని తిరుగుచున్నాడట అతడు నాయకుడట అందువలన అతని అరెస్టుకై మేజిస్ట్రేటు వారంటు నిచ్చెను. కేసు జరుగుచున్నది.

జరీదాలో పేర్కొనబడని సర్కారు ఉద్యోగులకు యిండ్లు

హు. ఘు వ. నిజాం ప్రభుత్వమునందు పనిచేయుచున్న యు జరీదాలో పేర్కొనబడని ఉద్యోగులకు యిండ్లు కట్టించుకొనుటకై సహకార శాఖవారు అప్పిచ్చుటకు ఒక పద్ధతి నేర్పాటుచేసినట్లు తెలియుచున్నది. దీనిప్రకారము హైదరాబాదులోనుండు ఉద్యోగులకు వారివారి ౨౦ నెలల జీతముల మొత్తము అంత మొత్తమును సదరు శాఖవారు అప్పిచ్చెదరు. ఈ అప్పు మొత్తములో నూటికి ౭౦ వంతు సంస్థాన సహకార క్రెడిట్లు సంఘముయొక్క వాటాలుగా నుంచబడవలెను. మిగిలినది నాంపల్లిగలు పెన్షనువర్గ ప్రత్యేకించబడిన స్థలములో వారివారి శక్తి కొలది యిండ్లు కట్టించుకొనవచ్చును. అప్పిచ్చిన సొమ్ము మంతయు ౧౫ యేండ్లలో చిన్నచిన్న వాయిదాలుగా తీర్చవచ్చును.

మోటారు ప్రమాదము

జూను ౨౨ వ తేదివాడు బాలయ్యగారిదైన నెం ౭౫౮౪ రు మోటారును ఫకీరుమహమ్మదు అను డ్రైవరు సఫిలాబాదు కొత్తూరుగా హైదరాబాదుకు తోలుకొనివచ్చుచుండగా కవాడీగూడకు దగ్గర ప్రమాదమయ్యెను. వేంకటేశు డను ఒక పిల్లవాడు కారుముందర తోవదాటుచుండెను. డ్రైవరు అప్పటికి సరిగానే తోలుచున్నను పిల్లవానిని తప్పింపవలెనను ఆత్రముతో బ్రేకువేసి తిప్పుదోవను త్రిప్పుచుండగా పిల్లవాడు మోటరుక్రిందబడి బలమైన గాయములను పొందెను. డ్రైవరు వెంటనే అతనిని ఉస్మానియా జనరలు ఆసుపత్రికి గొనిపోయెను పిల్లవాడు ౨౩ వ తేది చచ్చెను. కొరోనరు పూర్తిగా విచారించి ప్రమాదము ఆకస్మికమైనదని చెప్పెను.

పరిశ్రమలవిద్య అవసరము

బిల్వతేకిలాడ్డిలో జూను ౨౪ సాయంకాలము పండిత మాళవ్యాగారు . . . జాతీయజీవితమున స్వదేశీస్థానము . . . అను సమస్యను గూర్చి యీక్రిందివిధముగా ఉపన్యసించిరి:—

„దేశసంరక్షణకు పారిశ్రామిక విద్యానిలయముల నెలకొల్పి హిందూ విద్యార్థులకు అవిశ్రమత్వ శిక్షణ అవసరము. నూతనవిధ నిర్మాణము, నూతనపరిశ్రమలు హిందూదేశము నందు ప్రోత్సాహము చేయుట అవసరము. ఇందులకు ప్రభుత్వము శ్రద్ధవహించి నవీనశాస్త్ర పద్ధతుల ననుసరించి విద్యగఱపుట యుండవలెను.

„విదేశీయుల వస్తువులకు హిందూదేశము నిలువబడవలెనని ఎంతటి సుంకములు విధించినను ప్రయోజనము లేదు. దేశీయుల పారిశ్రామిక పరిజ్ఞానము పెంపొందింపవలెను దేశసౌభాగ్యము చేకూరును."

సభకు అధ్యక్షతవహించిన శ్రీమతి నాయుడుగారు తమ ప్రారంభోపన్యాసములో ప్రపంచ శక్తి సమావేశ మొందవలెను విద్యయు హిందూదేశము బాగుగా ఎదుగుట శీఘ్రముగా . . .

హరిజనోద్ధరణము

హరిజన ప్రవేశమొసంగిన దేవాలయములు:—

అరుణాచలపురం (తమిళనాడు) లోని కాళి విశ్వేశ్వర దేవాలయములు, అజ్మీరులో బాలాజి దేవాలయములు, అమరసరు (జయపూరు)లో బలాయులకు చెందిన దేవాలయములు. పరాదిప (కటక్)లోని పరాశర దేవాలయము శ్రీయుత వాతాయణ పీర్సర్ సామంతగారు హరిజనుల ఉపయోగార్థ మొసంగిరి సిబిపూరు బ్రహ్మచారియతుల దేవాలయము (హౌరా) సిబిపూరు ధర్మమందిరము (హౌరా) సిబిపూరు జగన్నాథమందిరము (హౌరా) బిసోపూరు కాళీమందిరము (హౌరా) హజార్ రత కాళిమందిరము (హౌరా) రామకృష్ణాపూరు శీతలమందిరము (హౌరా) రామకృష్ణాపూరు కాళిమఠమందిరము (హౌరా) బేతాయిచండి మందిరము (హౌరా) ఢాక్కాలోని ఢాకేశ్వరి, ఆనందమయి దేవాలయములు, కర్సి (కౌన్పూరు)లో రెండు దేవాలయములు.

విద్యా సౌకర్యములు —

ఈ నెలలో రాజపుటానలో హరిజనులకు ౨ మాధ్యమిక పాఠశాలలు, ౮ రాత్రి పాఠశాలలు, ౯ పగటి పాఠశాలలను స్థాపించిరి వీటినిమిత్తము అజ్మీరు హరిజన సేవాసంఘమువారు రు. ౫౦౦ ఖర్చుపెట్టిరి

బారువాలో (గంజాం) తాలూకా హరిజన సేవాసంఘమువారు హరిజనులకు ఒక పాఠశాలను పఠనమందిరమును స్థాపించిరి

హరిజన సేవాసంఘమువారు కర్సిలో (కౌన్పూరు) ప్రాథమిక పాఠశాలలలోని హరిజన విద్యార్థులకు వచ్చే జూలై నెలనుండి ఒక సంవత్సరము వరకు జీతములను చెల్లించిరి

కగరోల్‌లో (సం॥ రా॥) ఒక హరిజన పాఠశాలను నెలకొల్పిరి. ఇక్కడనే పగటిపూట పిల్లలకు రాత్రిపూట పెద్దలకు విద్యగఱపెదరు

సింధు హరిజన సేవాసంఘమువారు హరిజన విద్యార్థుల ప్రోత్సాహమునకుగాను ఎక్కువ దినములు హాజరైనవారికి రు. ౭ ల బహుమతి, నెలకొల్లలో ఎక్కువదినములు హాజరైనవారికి హరిజనసేవా శతకము అను పేరుగల బహుమతి నొసంగ నిశ్చయించిరి

హరిజన విద్యార్థుల ప్రోత్సాహమునకుగాను సింధు హరిజన సేవాసంఘమువారు హరిజనబాలుర బహుమతుల నిమిత్తము రు ౧౨౫ లను ప్రత్యేకించియుంచిరి నెలమొత్తము మీద ఎక్కువ దినములు హాజరైనవారికి రు ౨ విలువగల పుస్తులనిచ్చుటకు వీరు నిశ్చయించిరి బాలుర మొత్తము బడిదినములలో ౭/౫ వంతు హాజరుకావలెను

హరిజనుల ఉపయోగార్థ మొసంగిన బావులు —

సంబల్పూరు పురపాలకసంఘము జిల్లా బోర్డువారు తమ అధీనమందున్న బావు లన్నింటిని హరిజనుల ఉపయోగార్థ మొసంగిరి.

సంబల్పూరు జిల్లా వాస్తవ్యులగు పండిత గోపాలనందగారు తమ సొంతబావిని మే నెల ౨౭ తేది హరిజనుల ఉపయోగార్థ మొసంగిరి

సంబల్పూరు జిల్లాలోని మన్పూరులోని ఒక బావి హరిజనుల ఉపయోగార్థ మొసంగిరి

కర్సి (కౌన్పూరు)లో ఒక బావి

వివిధ సౌకర్యములు —

౧౫ హరిజన విద్యార్థులకు వినియోగపడు ఒక హాస్టలును ఏర్పాటు చేయుటకు కొరకు జిల్లా హరిజన సేవాసంఘమువారు ఒక ఉపసంఘమును నియమించిరి. వీరితో విద్యార్థి వేతనములనుగూడ నొసంగవలెనని వీరు నిశ్చయించిరి

బర్హాగార్‌లో జూలై ౯ తేది జబల్పూరు హరిజన సేవాసంఘము వారి యాజమాన్యమున బహిరంగసభ జరిగెను. సభలో హరిజనులు తాము మాంసము. కల్లు, సారాయి మున్నగువాటిని ముట్టమని శపథపత్రముపై సంతకములను చేసిరి

సింధులోని బల్కుగోజబావిలో ౧౩ మంది హరిజన విద్యార్థులను చేర్చుకొని సంఘముతో సరిసమాన హక్కుల నిచ్చుటకుగాను హరిజన సేవాసంఘమువారు రు. ౨౫ నొసంగిరి.

కుష్ఠురోగపీడితులైన హరిజన విద్యార్థులు తమ విద్యను పూర్తిచేసిరి. వీరి. బొకారోగము రూ ౧౫ అద్దెపై ఒక దుకాణమును, కుట్టుయంత్రమును హరిజన సేవాసంఘమువారు ఏర్పాటుచేసిరి. (హరిజన్)

అండమానులకు మఱికొందరు

విలాయత్ రాయ్ అను ప్రసిద్ధిగల "దేశీ" రాయ్ అను వతడు అమృతసరములో సైనికశాసనము ననుసరించి శిక్షకు చేయబడెను. అతడును షాబక్ అకాలి ఖైదీయగు మస్తాన్‌సింగ్ ను అండమానులకు పంపబడిరి.

విప్లవాందోళకుల ఉద్యమము

చిట్టగాంగు సప్లై మెంటరీ దోపిడి కేసులో సూర్యాసేనను, కల్పనాదత్తమ్మను, తారకేశ్వర దస్తిదారును విచారణ చేయుటకు ఖాయిలావలన రాజీనామాయిచ్చిన ఏ. యఫ్. యం. మొహిసీనాలిగారి స్థానములో చిట్టగాంగు అడిషనల్ సదర్ సబ్డివిజనల్ మేజిస్ట్రేటుగు హార్వే ఖుద్దూరాలిగారు కమిషనరుగా నియమింపబడిరి

ఈరోడ్డు సబ్ యిన్స్పెక్టరును కాల్చుచు వేసిన కేసులో నేరస్థుడగు నిత్యానందుడు జూను ౨౮ వ తేదినాటి సెషన్సు విచారణలో నేరము చేసినట్లు ఒప్పుకొనెను ఉదకమండలపు బ్యాంకు దోపిడి కేసులో నేరస్థుడగు శంభునాథ్ అనునతని ప్రేరణచే తాను మరి యిద్దరును మదరాసు, ఉదకమండలములలో హత్యము చేయుటకుగాను బాంబులు తయారుచేసినట్లు అతడు తెల్పెను.

పోలీసులకు గుట్టు తెలిపిన వానిని తుపాకితో కాల్చి చంపిన కేసులో విరాజ్ మోహన్ అను నేరస్థునికి యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్షయు, ధీరేన్ద్రనాథ్ అను నేరస్థునికి ౧౦ యేండ్లు కఠినశిక్షయును విధింపబడినది ముగ్గురు విడుదల బడిరిగాని మరల వెంటనే బెంగాలు క్రిమినలులా సవరణ చట్టముక్రింద అరెస్టు చేయబడిరి.

జూను ౨౧ తేదివాడు రాత్రి లాహోరులో ఒక హిందూ యువకుడు తిరుగుచుండగా గోవల్మండీ పోలీసులు అనుమానముతో అతనిని ఆపి ప్రశ్నించిరి. అతడు తృప్తికరముగా సమాధానమీయనందున సరియైన జీవనములేని ద్రిమ్మరివానివలె అరెస్టు చేయబడెను. అతనిపేరు గులాబ్‌చందట అతనిని మేజిస్ట్రేటువద్ద పెట్టగా వారు రూ ౨౦౦౦ ల జమానతుపై అతనిని వదలుటకు ఉత్తరువుచేసిరి

తోటాలను తీసికొని పోవుచుండిరను నేరముపై అరెస్టుచేయబడిన ధర్మపాలు అనునతనిపై ఆయుధముల చట్టముయొక్క ౨౦ వ సెక్షను ననుసరించి నేరములు మోపబడెను.

హాజరయా దీవులలో బారాఖోరిలో చెఱ పెట్టబడియున్నవానిగో పాల్ సుహాతా న్ అనునతడును. ఉపేంద్రనాథ్ బోస్ అనునతడును రైలు విప్లవ నక్షికమింవినందువ బెంగాలు క్రిమినలు లా సవరణ చట్టము ననుసరించి విచారింపబడుచున్నారు. మే ౯ వ తేదినాడు చిట్టగాంగు వాసియగు తికేంద్రజిత్ ఘటక్ అను యువకుడు వారిద్దరితో కలిసి మాట్లాడుచుండెనట. వారియుప్పుడు అతనికి అన్నము పెట్టి పోషించుచుండిరట.

డిశెంబరు ఆఖరువరకు ఏవిధమైన రాజకీయోద్యమములోగాని పాల్గొనరాదని నిషేధాజ్ఞ ఒకటి అహమ్మద్ సిద్దికి అను పెషావరు యువకునికి జారిచేయబడెను.

స్టేట్స్మను పత్రిక యడిటరగు వాట్సనుకొరకు చంపుటకుయత్నించిన కేసులో చిక్కిన వీరేన్ రాయ్ అను నేరస్థుని శిక్షనుండి తప్పించుటకై తనయింట దాచుకొనెను అను నేరము జూను ౨౭ వ తేదినాడు అమరచంద్రఘోషు అనునతనిపై మోపబడెను ఇతరము ఆ నేరస్థునికి అలిపూరు స్పెషల్ మేజిస్ట్రేటు ౨ యేండ్లు కఠినశిక్షను విధింపగా అప్పీలుమీద హైకోర్టువారు పునర్విచారణకు ఉత్తరువునిచ్చిరి. ఇది అదియే.

జూను ౨౭ వ తేదినాటి సెషన్సు విచారణలో నిత్యానందుడు బర్మ్బరాముడు నేరము ఒప్పుకొనిరి కుశీరాపీహతాబున్నసింగు అను తక్కినయిద్దరు మాత్రము తాము నేరస్థులముకామన్నట్లు తెల్పిరి. జూలై ౨౮ తేదినాటి ప్రాసెక్యూషను సాక్ష్యము ముగిసెను. నేరస్థులు వాఙ్మూలములను దాఖలుచేసిరి. నేరమును ఒప్పుకొనవలసి వచ్చెను అసనమానిత నేరస్థుడనియే సమర్థించిరి. పెషావరు జిల్లాలో రాబోవు డిసెంబరు ఆఖరువరకు రాజకీయ వ్యవహారములలో పాల్గొనరాదని హెచ్చరించుచు ప్రజాశాంతి చట్టమునుసరించి ౨౭ మంది రాజకీయ ప్రచారకులకు నోటీసులు జారీచేయబడెను

పంజాబులో సాంఘిక సమాధానము

కొంత కాలమునుండి పంజాబులో హిందూ మహమ్మదీయ సిక్కులకు సాంఘిక సమాధానము కుదుర్చుటకై యత్నములు చేయబడుచుండెను ఆ యత్నములు రాను రాను ఫలించినట్లు నమ్మబడుచున్నది ఆ సమాధానమును చాలాచోట్ల చాలామంది అంగీకరించినట్లును శ్రీ సెన్ను తెలుపున్నది దానిని శాసన సభవారిచే ఆమోదింపజేయుటకై సిమ్లాలో పంజాబు శాసనసభ స్పెషలుగా సమావేశ పరుపబడవచ్చునట ఈ సమావేశములో ఎక్కువమంది దానిని అంగీకరించినచో అది బాయింటుకమిటీకి తెలియజేయుదురు అంతట అది ప్రధానమంత్రి మెక్డానల్డుగారి పరిష్కారములో దానిస్థానము స్వీకరింపగలదు. అయితే ఆ సోనియే సెకు ప్రెస్సు హిందూ సమాధానము కుదిరినది లేనిది సూచించువారు అందువల్ల స్పెషలు శాసన సభా సమావేశము మాట నిరాధారమని యు ఖండనగా తెల్పుచున్నారు

హరిజనోద్ధరణములో పురపాలక సంస్థల కర్తవ్యము

పండిత మదనమోహన మాలవ్యాగారియొక్క కోరిక [illegible] పురపాలక సంఘములవారు పండితులను సన్మానిం[illegible] సమర్పించిరి. వారికి [illegible] మొసంగుచు పం[illegible] పురపాలక సంఘముల కర్తవ్యము [illegible] యీక్రింది విధముగా [illegible]—

[illegible] హరిజన విద్యార్థులకు [illegible] పురపాలక సంఘమువారు తీర్మానించిరి. [illegible] సేవ [illegible] సంతసించితిని. సంఘసంస్కర్తలు [illegible] సౌకర్యములను చేకూర్చు [illegible] అందువే పీడితులను గూర్చి పురపాలక సంఘములు శ్రద్ధవహించుట సమంజసము.

[illegible] శ్రేయస్సౌభాగ్యములకు తోడ్పడు బాధ్యత పురపాలకులపై నున్నది. మీరు [illegible] హరిజనోద్ధరణ [illegible] సంఘములు, [illegible] మొదలగువాటి సహాయమున హరిజనులకు విద్య నేర్పుట యవసరము. [illegible] ఉపాధ్యాయులు [illegible] తోడ్పడవలెను. హరిజనులలో ఎంత విద్యావ్యాపకమైన దేశమునకు అంత మేలు చేకూరును."

పనివాండ్ర కష్టములు

సర్ ఫ్రాంక్ నాయసుగారితో కార్మిక ప్రతినిధుల మొఱ

ఇండియా ప్రభుత్వములో పరిశ్రమల కార్మికశాఖ సభ్యుడగు సర్ ఫ్రాంక్ నాయస్ గారు [illegible] మందలి కార్మికసంఘముల ప్రతినిధులను దర్శించి [illegible] యుటలో బొంబాయి [illegible] గారు ఉదయం ఫ్యాక్టరీల లేబరు కమీషన్ వారి సిఫారసు ప్రకారము యంత్రశాలలయందు పనివేళ రోజునకు ౧౦ నుండి ౯ గంటలకు, వారమునకు ౬౦ నుండి ౫౪ గంటలకు తగ్గించుటంగూర్చి చర్చ జరిగెను. కార్మికుల ఆరోగ్యము బాగుపడుటకు గంటలు తగ్గించుట చాలామంచిదని కార్మికప్రతినిధులు చెప్పిరి. కాని కార్మికుల కూలి దీనివలన తగ్గకుండ జూడవలెననిరి. తాను రేటు ప్రకారం కూలి పుచ్చుకొనువారికి సాధ్యమైనంతవరకు పని వేళ తగ్గినందువలన తక్కువకూలి ఖర్చు యగునని ఆర్. ఆర్. బకోలీగారు అభిప్రాయపడిరి. ఇప్పుడు కార్మికులకుగల కష్టములు బట్టల మిల్లులందును శ్రీమగంబును పనిచేయువారికి పని లేక పోవుట మున్నగువాటిని గూర్చి పలువురు వాక్రుచ్చిరి.

బట్టలమిల్లులలో పనిచేయు ఆడకూలీల స్థితిని బాగుపరచవలసినదని రేవుపనివాండ్రను ఇంప్రూవమెంటు యొక్కవజేసి పనివేళ తగ్గింపవలసినదని కుమారి మణిబేన్ కారాగారు కోరిరి. ప్రభుత్వము పనిగొను పారిశ్రామిక కార్మికుల సంఘములను గుర్తించుటలో రిజిస్టరు చేయుటలో ఎక్కువ ఔదార్యము చూపవలసినదని బకోలుగారు ప్రార్థించిరి.

సర్ ఫ్రాంకు నాయసుగారు తనకు సంబంధించిన విషయములన్నియు సానుభూతితో నాలోచించెదననియు. ఇతర ప్రభుత్వ సభ్యులకు చెందిన అంశములు వారికి దర్యాప్తుచేసెదననియు అభయమిచ్చిరి.

నాయసుగారు మధ్యాహ్నము ఇదే విషయమై మిల్లు యజమానుల సంఘ ప్రతినిధులతో సంప్రదించిరి.

రాబోవు భారత శాసనసభ

అసెంబ్లీ సమావేశము ఆగష్టు ౨౨ వ తేదీ ప్రారంభమగును. బహుశః రాజ్యప్రతినిధి ప్రారంభోపన్యాస మొసగవచ్చును. సెప్టెంబరు ౨౦ తేదీవరకు సభ జరుగవచ్చును. ప్రభుత్వ కార్యములకొరకు ౧౫ మొదలు ౧౮ సమావేశములు జరుగగలవు. అనధికారుల పక్షమున ౫ సమావేశములను మించవు ప్రభుత్వమువారు చర్చనీయాంశములు ముందుగా తెలిపిన తే యార్యశాలయములకుగూర్చి బట్టలమిల్లులుగూర్చి [illegible] చేయబడియున్నది రాబడేపన్ను [illegible] గూడ షుస్టరుగారి వాగ్దానము ప్రకారము [illegible] వలసియున్నది. తక్కువ రాబడిమీద మొత్తంగా పన్ను వేయుటంగూర్చి ఆర్థిక చట్టములో జేసిన మార్పులను రాబడిపన్ను చట్టములో ప్రవేశపెట్టవలసియున్నది. బడ్జెటు చర్చలో నన్నపుడు ఫీనాన్సుచట్టములో మార్పులను రాబడిపన్ను చట్టములో అతికొంచెంలేదని కొందరాక్షేపించిరి. యిందిరి ఫీనాన్సు చట్టము ప్రకారము తరువాత రాబడిపన్ను చట్టములో మార్పులు చేయవచ్చునని అధ్యక్షుడు నిర్ణయించియుండెను. అసెంబ్లీ విభాగమున పూర్వం రాబడిపన్ను చట్టములో నుండినదే కొంత మార్పుతో సంస్కరణముల కివతల అనుమించెను

రాబడి మూలస్థానంలో పన్ను ను మినహాయించు కొనుటకు దమీకు ఆమలులో నున్నదో దానినే విధింపవలసినదనియు బిల్లు నిబంధించును

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna Reddy